# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 319 ఎడిటర్ : బజ్జర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.15.03.2025 పేజీలు :6 వెల : రూ.4




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి



## హెూలీ శుభాకాంక్షలు 2025 తెలుపుతున్న ఏపీ ముఖ్యమంత్రి




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14

రంగుల పండుగ 'హెూలీ' సందర్భంగా అందరికి శుభాకాంక్షలు. దేశవ్యాప్తంగా అందరూ జరుపుకునే హెూలీపండుగమన జీవితాల్లో కొత్త రంగులు నింపాలని కోరుకుంటున్నాను. వసంత కాలంలో మన ఆరోగ్యం కోసం నిర్వహించుకునే హెూలీ పండుగను రసాయనాలు ఉపయోగించి కలుషితంచేయవద్దని ఈ సందర్భంగా అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.'కామ దహనం' చేసి, రంగులు చల్లుకుని,ఆనందం పంచుకుని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. హెూలీ పండుగ సందర్భంగాఅందరికి మరొక్కమారు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. హెూలీ2025

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ హెూలీ శుభాకాంక్షలు.




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 14

ఈ హెూలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, శక్తిని నింపాలి దేశ ప్రజల్లో ఐక్యతా రంగులు వెల్లివిరియాలి ప్రధాని మోడీ

## ప్రజలందరికీ 2025 హెూలీ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రినారా లోకేష్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14

చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు ఈ హెూలీ. రంగుల పండుగ హెూలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని కోరుకుంటూ తెలుగు ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు. మీ నారా లోకేష్

## స్కిల్ ఆంధ్రా లోకేష్ పక్కా వ్యూహం!



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 14

ప్రతి ఒక్కరిలో ఏదో ఓ టాలెంట్ ఉంటుంది. దాన్ని గుర్తించేలేని వారు కొందరు.. గుర్తించినా ఆ టాలెంట్ లో ఎలా అవకాశాలు పొందాలో తెలియని వారు కొందరు ఉంటారు. అలాంటి యువతకు సరైన అవకాశాలు కల్పించి దారిలో పెట్టేందుకు లోకేష్ పక్కా ప్లాన్ ప్రకారం ముందుకు వెళ్తున్నారు. ప్రపంచ అగ్రశ్రేణి సంస్థలతో స్కిల్ శిక్షణ..రీ స్కిల్లింగ్ చేసేందుకు ఒప్పందాలు చేసుకుంటున్నారు. మైక్రోసాఫ్ట్ తో చేసుకున్న ఒప్పందం అలాంటిదే. ఏడాది వ్యవధిలో రెండు లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చి అంతర్జాతీయంగా ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నారు. యువతకు ఉద్యోగావకాశాల కల్పనే లక్ష్యంగా లోకేష్ పారిశ్రామిక విధానాన్ని ఉపయోగించుకుని ఇండస్ట్రీస్ ను ఆకర్షించేప్రయత్నం చేస్తున్నారు. అదే సమయంలో స్కిల్ సెన్సెస్ నిర్వహించాలని అనుకుంటున్నారు. స్కిల్ సెన్సెస్ ద్వారా ఎవరెవరికి ఎలాంటి స్కిల్స్ ఉన్నాయి.. వారికి ఎలాంటి ఉపాధి అవకాశాలు అవసరం అన్నదానిపై పరిసీలన చేయనున్నారు. ఆ తర్వాత వారికి తగ్గ ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తారు. ఇందు కోసం మల్టీనేషనల్ కంపెనీలతో సంప్రదిస్తున్నారు. రాష్ట్రంలో ఉ ండే యువతకు ఇక్కడే ఉద్యోగావకాశాలు కల్పించేలా చేయడంతో పాటు ఇతర రాష్ట్రాలు, దేశాల్లో కూడా తెలుగు యువతకు అవకాశాలు వచ్చేలా చేయడానికి ట్రైనింగ్ ఇప్పించేందుకు లోకేష్ అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. మైక్రోసాఫ్ట్ తో పాటు గూగుల్ వంటి సంస్థలు కూడా త్వరలో రాష్ట్రంలో తమ శిక్షణ కార్యక్రమాలు ప్రకటించే అవకాశం ఉంది.


## వారణాసిలో చితాభస్మంతో హెూలీ వేడుకలు



యూపీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 14

దేశవ్యాప్తంగా హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. అయితే, విశ్వేశ్వరుడు కొలువైన వారణాసిలో సాధువులు అక్కడి స్మశానంలో దొరికే బూడిదను చల్లుకుంటూ హెూలీ పండుగను జరుపుకుంటారు. మసాన్ హెూలీగా జరుపుకునే ఈ హెూలీ వేడుకల్లో సాధువులతో పాటు శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శివుడు స్వయంగా తన భక్తులను బూడిదతో హెూలీ ఆడటానికి అనుమతిస్తాడని నమ్ముతారు.

## మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14

అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం పాలనలో స్పష్టమైన మార్పులు కనిపిస్తున్నాయన్న చంద్రబాబు – జిల్లాల్లో ఇన్?ఛార్జ్ మంత్రులు తప్పనిసరిగా పర్యటించాలి.. అభివృద్ధి, ప్రభుత్వ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలని ఆదేశం – జిల్లాలకు వెళ్లే సమయంలో ఆయా జిల్లా కో–ఆర్డినేటర్?లు ఎమ్మెల్యేలు, ఎంపీలకు మంత్రులు సమాచారం అందించాలి – గ్రూపు రాజకీయాలకు ఎక్కడా తావు ఇవ్వకూడదు – ఇన్?ఛార్జ్ మంత్రులు వారి జిల్లాల్లో ఫోకస్ పెట్టాలి.. పర్యటనల సంఖ్య పెరగాలి కార్యకర్తలు నాయకులతో మమేకమవ్వడంతోపాటు జిల్లా పార్టీ కార్యాలయానికి తప్పకుండా వెళ్లాలి – ఏ స్థాయిలో కూడా వైసీపీ నేతలతో సంబంధాలు పెట్టుకోకూడదు – వైసీపీకి ఓటేసిన వారికి పథకాలు ఇవ్వొద్దని చెప్పినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు – సంక్షేమ కార్యక్రమాల అమల్లో వివక్ష ఉండదు – పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్నాం – సంక్షేమ పథకాలు వేరు, రాజకీయ సంబంధాలు వేరు వైసీపీ వారిని దరిచేరనివ్వొద్దు – నామినేటెడ్ పదవుల భర్తీకి కసరత్తు చేస్తున్నాం – పేర్లను సిఫారసు చేయకుండా కొంతమంది నేతలు ఆలస్యం చేస్తున్నారు – త్వరగా పార్టీ కోసం కష్టపడిన వారి వివరాలను పదవుల కోసం అందించాలి పదవులు రాలేదని అనుకోవద్దు.. అవకాశాలు కల్పిస్తాం – పదవులు పొందినవారి ప్రతిభను పర్యవేక్షిస్తున్నాం – ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంత జాగ్రత్తగా ఉన్నామో ఇప్పుడు కూడా హుందాగా వ్యవహరించాలి – ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన అందించాలి – సోలార్ విద్యుత్?ను ప్రోత్సహించాలి పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి గ్రామంలో అమలు చేసేందుకు ఎమ్మెల్యేలు, నేతలు చొరవ తీసుకోవాలి – నియోజకవర్గాల్లో సమస్యలపై ఎమ్మెల్యేలు, ఎంపీలు దృష్టిపెట్టాలి – మూడు పార్టీల నేతలను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా ప్రతినిధులు ముందుకెళ్లాలి సీఎం చంద్రబాబు

## మసీదులు, ఆలయాల్లో లౌడ్ స్పీకర్లపై ఆంక్షలు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్




లక్నో/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 14

లక్నోమతపరమైన ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా వ్యవహరించాలని ఉ త్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. మసీదులు, ఆలయాలు తదితర ప్రార్థన స్థలాల్లో 55 డెసిబెల్స్ కంటే తక్కువ ఉండేలా చూసుకోవాలన్నారు. ఏ మతం లేదా మతపరమైన ప్రదేశాలల్లో లౌడ్ స్పీకర్ల అవసరం లేదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన గుర్తుచేశారు. ఈ మేరకు రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులు, హెూలీ వేడుకలపై జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. హెూలీ వేడుకల సమయంలో అధిక సౌండ్ డీజేలను నిషేధించాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలు తదితర కీలక ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. అలాగే, పశువుల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. స్మగ్లర్లు, వాహన యజమానులు, పశువుల అక్రమ రవాణాకు సహకరించే పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల పనులు నత్తనడకన సాగుతున్నాయని, వెంటనే పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ వేసవిలో ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

8 ఏండ్లలో 210 కోట్ల మొక్కలు నాటాం

రాష్ట్రంలో గత ఎనిమిదేండ్లలో 210 కోట్ల మొక్కలు నాటామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. రాష్ట్రంలో అర్బనైజేషన్ వేగంగా పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో అటవీ విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని చెప్పారు. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నాటిన 210 కోట్ల మొక్కలలో ఎన్ని బతికి ఉన్నాయో కూడా పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం నాటిన మొక్కల్లో దాదాపు 70 శాతం నుంచి 75 శాతం చెట్లు బతికే ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే, పలు స్వచ్ఛంద సంస్థలు నాటిన మొక్కల్లో 65 నుంచి 70 శాతం సర్వైవల్ రేటు ఉందని పేర్కొన్నారు.

## బ్రిటన్‌లో చిరంజీవికి అరుదైన గౌరవం





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 14

బ్రిటన్ పార్లమెంట్లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కారం ఈ నెల 19న చిరుకు అవార్డును అందజేయనున్నట్లు ప్రకటన సినీ రంగంలో చిరంజీవి అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డు టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవికి తాజాగా మరో అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్ ప్రభుత్వం ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న యూకే పార్లమెంటు (హౌస్ ఆఫ్ కామన్స్)లో ఈ అవార్డును చిరుకు అందజేయనున్నట్లు పేర్కొంది. యూకేకి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవిని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ... సినిమా, ప్రజాసేవ, దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. ఇక బ్రిడ్జ్ ఇండియా అనేది యూకేలో ఒక ప్రముఖ సంస్థ. ఇది పబ్లిక్ పాలసీని రూపొందించడానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు, వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంది. కాగా, బ్రిడ్జ్ ఇండియా సంస్థ జీవిత సాఫల్య పురస్కారాన్ని తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కీరటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది. బ్రిటన్‌కు చెందిన పార్లమెంట్ సభ్యులు, బ్రిడ్జ్ ఇండియా వంటి ప్రఖ్యాత సంస్థ అంతర్జాతీయ వేదికపై చిరంజీని సన్మానించటం, ఆయనకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్ ఇవ్వడం అనేది ప్రత్యేకమైన సందర్భం. 2024లో భారత ప్రభుత్వం నుంచి రెండో అత్యున్నత పౌర పురస్కారం పద్మ విభూషణ్ ను చిరంజీవి అందుకున్నారు. అలాగే గతేడాది అత్యంత సమర్ధవంతమైన నటుడు, డ్యాన్సర్ గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో కూడా చోటు సంపాదించారు. ఏ.ఎన్.ఆర్ శత జయంతి సందర్భంగా అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ 2024లో చిరంజీవికి ప్రతిష్టాత్మక ఎ.ఎన్.ఆర్ జాతీయ అవార్డును సైతం ప్రదానం చేసింది.

## శివసేన నేతపై కాల్పులు

నివాస్ న్యూస్ ప్రతినిధి చండీగఢ్ : శివసేన జిల్లా అధ్యక్షుడిపై కొందరు వ్యక్తులు గురువారం రాత్రి కాల్పులు జరిపారు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. గురువారం రాత్రి 10 గంటల సమయంలో శివసేన జిల్లా అధ్యక్షుడైన మంగత్ రాయ్ మంగ ఒక షాపు వద్ద పాలు కొంటున్నాడు. ఆ సమయంలోనే గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై అక్కడకు వచ్చి మంగత్ రాయ్‌పై కాల్పులు జరిపారు. అయితే అప్పుడు బుల్లెట్ ఆయన పక్కన ఉన్న 12 ఏళ్ల బాలుడికి తగిలింది. దీంతో వెంటనే మంగత్ రాయ్ అప్రమత్తమై.. అక్కడి నుంచి బైక్ పై పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే దుండగులు ఆయనను వెంబడించి.. మరోసారి కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయారు. రక్తం మడుగులో రోడ్డుపై పడిన మంగత్ రాయ్‌ను హాస్పిటల్‌కు తరలించారు. అయితే ఆయన అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ సమాచారం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

# ముంబై సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న నీలం మధు



**పటాన్ చేరు: మార్చ్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

తన జన్మదినాన్ని పురస్కరించుకొని ముంబైలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్ధి వినాయకుడిని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఆలయాలలో ముంబైలోని సిద్ధి వినాయక ఆలయం ఒకటని తమ కోరికలు తీర్చుకునేందుకు దేశవ్యాప్తంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులవుతారని తెలిపారు. సాధారణంగా ప్రతి గణేష్ దేవాలయాల్లో వినాయకుడికి తొండం ఎడమవైపు ఉంటుందని కానీ ఈ దేవాలయంలో మాత్రం తొండం కుడి వైపు ఉండడంతో పాటు తొండంలో మూడో కన్ను ఉంటుందన్నారు. ఇంతటి ప్రత్యేకతలు ఉన్న సిద్ధి వినాయకుడిని దర్శించుకుంటే శుభాలు కలుగుతాయన్నారు. సిద్ధి వినాయకుడిని దర్శించుకోవడం ఆయన కృపకు పాత్రుడిని కావడం చాలా సంవత్సరాలుగా తనకు అలవాటని అందులో భాగంగా తన జన్మదినం సందర్భంగా వినాయకుడిని దర్శించుకున్నానన్నారు. ఆ సిద్ధి వినాయకుడు ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# హోళీ సంబరాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ కేంద్రం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన హోలీ సంబరాల్లో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి అనంతరం పట్టణానికి చెందిన నాయకులు యువకులు ఎమ్మెల్యే కి రంగులు అంటించి శుభాకాంక్షలు తెలియజేశారు తరువాత ఎమ్మెల్యే తీన్ మార్ డ్రం కొట్టి అందరినీ ఉత్సహపరిచారు ఇట్టి హోలీ సంబరాల్లో మక్తల్ పట్టణానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


# జనసేన ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ముఖ్యమంత్రి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14**

ఆవిర్భావదినోత్సవశుభాకాంక్షలుతెలియజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# వివేకా హత్య కేసులో అప్రూవర్ దస్తగిరికి భద్రత పెంపు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14**

వివేకా హత్య కేసులో సాక్షుల వరుసబిమరణాల నేపథ్యంలో తనకు భద్రత పెంచాలని కోరిన దస్తగిరి ప్రస్తుతం దస్తగిరికి 1o1 గన్మెన్ లతో భద్రత కల్పిస్తుండగా ఇప్పుడు 2o2 గన్మెన్ లను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం

## కే సూర్యం రాష్ట్ర నాయకులు




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఆత్మకూరు.సిపిఐ ఎం ఎల్. మాస్ లైన్ అమరచింత ఆత్మకూరు మండలం మండల శాఖ కార్యదర్శిల జనరల్ బాడీని నందిమల్ల పార్టీ ఆఫీసులో ఆశన్న అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ నిర్దేశించి కామ్రేడ్ సూర్యం మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటికీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోగా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక కర్షక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుంది దేశంలో ప్రజల ఆకలిని తీర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుంది పేదలు మరింత పేదలుగా మారి ధనవంతులు అత్యంత ధనవంతులుగా అధిక మొత్తంలో కోటీశ్వరుల సంఖ్య పెరుగుతుంది కేంద్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం అంబానీ ఆదానిలాంటి కార్పొరేటు యజమానులకు అనేక సౌకర్యాలను కల్పిస్తూ వాళ్ల ధనాన్ని ఇంకా పెంచుకోవడం కోసం అవకాశం కల్పిస్తూ వారి వ్యవస్థలను నడుపుకోవడం కోసం సబ్సిడీలను మోడీ ఇస్తున్నారు కార్పొరేట్ రంగాలను అభివృద్ధి పరుచుకోవడానికి ఎర్ర తివాచీలు బాటలు వేస్తున్నారు అంతేగాక దేశంలో నిరుద్యోగం ఆకలి చావులు రైతాంగ ఉద్యమాలు కార్మిక ఉద్యమాలు దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం మన దేశాన్ని తాకట్టు పెట్టడంలో భాగమే రైల్వేలు విమానాలు ఓడరేవులు పోస్టల్ సింగరేణి బొగ్గు గనులు రహదారులు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పడం అంటే కార్మిక వర్గానికి పని లేకుండా భద్రత లేకుండా దేశ సంపదను కాపాడుకోవడానికి వీలు లేకుండా మోడీ వ్యవహరిస్తున్నారు దేశంలో కార్మికులు రైతులు పేద ప్రజలు ఆనందంగా ఉండాలంటే ప్రతి మనిషికి పని ఉండాలి పనికి భద్రత ఉండాలి విద్య ఆరోగ్యం వైద్యం కూడు గూడు ప్రధానమైనవిగా ఉండాలి వాటి ఏర్పాటుకు ప్రభుత్వం సహకరించాలి వీటన్నింటినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చినప్పటికీ ప్రధానంగా ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా వీటన్నింటిని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నత్తనడకన కొనసాగుతుంది ఇచ్చిన గ్యారెంటీలలో కొన్నింటిని అమలకు కార్యాచరణ తీసుకున్నప్పటికీ పూర్తిగా వాటిని అమలు చేయడంలో చాలా చాలా జపం జరుగుతుంది ప్రధానంగా రైతుల రుణమాఫీ బోనా సామలు మహిళలకు 2500 రూపాయలు అందరికీ ఉచిత కరెంటు గ్యాస్ సబ్సిడీ అమలు కావడం లేదు రేవంత్ రెడ్డి వీటి అమలు కోసం ఇంకా చొరవ తీసుకొని అపరస్కృతంగా ఉన్న హామీలను అమలు చేయడం కోసం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్. మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి అనుమంతు, జిల్లా నాయకులు ప్రసాదు, డివిజన్ నాయకులు సి రాజు, మండల కార్యదర్శి రాజన్న, శాఖా కార్యదర్శులు ఆశన్న, చింతల్, సామేలు,మసలమని, ప్రేమ రత్నం,జి వెంకటన్న, వెంకటన్న, రమేషు, చెన్నయ్య,సత్యనారాయణ, బి విజయ్, జిలాని, తదితరులు పాల్గొన్నారు

# హోలీ వేడుకల్లో కలెక్టర్ ఎస్పీ.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా వ్యాప్తంగా శుక్రవారం హోలీ వేడుకలు అంబరాన్ని అంటాయి వాడ వాడ నా చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుని వేడుకలు జరుపుకున్నారు ఎస్పీ కార్యాలయంలో పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్పీ యోగేష్ గౌతమ్ డాన్సులు వేస్తూ సందడి చేశారు అనంతరం ఎస్పీ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారిక నివాసం వద్దకు వెళ్లి కలెక్టర్ దంపతులకు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు

# వసంతకేళి-హోళీ



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

వసంత ఋతువు ఆగ మనం మనుషులలో ఉత్సాహమే కాదు ప్రకృతిలో సరికొత్త సొగసు కూడా తెస్తుంది.ఎండిన చెట్లు చిగురించి పూలు పూస్తాయి. కోయిలలు తమ కమ్మని కంఠంతో వీనుల విందు చేస్తాయి.మల్లెలు సువాసనలు వెదజల్లుతూ గుభాలిస్తాయి.పకృతిలోని అందాలన్నీ ఆవిష్కరించే వసంత రుతువు ప్రవేశించిన తర్వాత జరుపుకునే తొలి వేడుక హోళీ. ప్రపంచంలోని రంగులన్నీ ఒక చోట కుప్ప పోశారా అన్నంత అందంగా ఆహ్లాదంగా జరిగే హోళీ అంటే చిన్న పెద్ద అందరికీ ఇష్టమే. వయోభేదం లేకుండా ఆడ మగ అన్న తేడా లేకుండా అందరూ కలిసి ఓ పండుగలా జరుపుకునే పండుగహోళీ. హోళీ ని రంగుల పండుగ అంటారు. ఇది భారత దేశంలో ముఖ్యమైన పండుగలలో ఒకటి.ప్రతి సంవత్సరం పిల్లలు పెద్దలు రంగులతో ఆడుకోవడానికి ఆసక్తిగా ఎదురు చూస్తారు. హోళీ పండుగను స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకుంటారు. హోళీ హిందువుల ముఖ్యమైన పండుగల లో ఒకటి.ఈ పండుగను ప్రేమ ఐక్యత మరియు సంతోషానికి సంకేతం గా భావిస్తారు. ఇటువంటి ఉత్సాహమైన ఈ పండుగను పాల్వంచ పట్టణం ఒడ్డుగూడెం లోని చిన్నపిల్లలు ఉత్సాహంగా ఆనందంగా సంతోషంగా పాల్గొని ఆటపాటలతో కేరింతలతో రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఘనంగా నీలం మధు జన్మదిన వేడుకలు

## పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నీలం అభిమానుల సేవాకార్యక్రమాలు






**పటాన్ చెరు: మార్చ్ 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

కాంగ్రెస్ నేత, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పటాన్ చెరు నియోజకవర్గంతో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో నీలం అభిమానులు బర్త్డే కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకోవడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు జరిపించారు. నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నీలం మధు స్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అనంతరం జిన్నారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. పటాన్ చెరు పట్టణంలో ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు మన్నె ప్రశాంత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు జామెట్రీ బాక్స్, పెన్నులు అందించారు. గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండలం దాచర్లపల్లి, సిరిసిల్ల జిల్లా మాడేపల్లిలో ఎన్ ఎం ఆర్ అభిమానుల ఆయా అనాధా శ్రమలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ఎంఆర్ అభిమానులు రక్తదానం చేయడంతో పాటు ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు. వేముల వాడ నియోజకవర్గ కేంద్రంలో ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పనులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు, నీలం అభిమానులు పాల్గొన్నారు.

# స్టాలిన్ రూపాయి సింబల్ రాజకీయం రివర్స్ !

**టి ఎన్/హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 14**



రాజకీయ నేతలు ప్రజల్ని పిచ్చోళ్లను చేయాలనుకుంటారు. ఓ భావోద్వేగంలో ముంచి తమ రాజకీయాన్ని తాము జోరుగా చేసి.. ఫలితాలు పొందాలనుకుంటారు. ఆ భావోద్వేగంలో ఉన్న వారికి అది అర్థం కాదు. కానీ బయట నుంచి చూసేవారికి ఇలా ఎలా చేయగలరన్న ప్రశ్నలు వస్తాయి. ఇప్పుడు తమిళనాడులో అదే జరుగుతోంది. హిందీభాషను బలవంతంగా రుద్దుతున్నారని రచ్చ రచ్చ చేస్తున్న డీఎంకే.. తాజాగా రూపాయి సింబల్ ను తప్పించింది. తమ అధికారి బడ్జెట్ పత్రాల్లో దేశం మొత్తం అంగీకరించిన ప్రపంచం మొత్తం రూపాయి సింబల్‌ను తప్పించి తమిళ రూపాయలో మొదటి అక్షరాన్ని చేర్చింది. దాన్నే తాము సింబల్ గా భావిస్తామని చెబుతోంది. బడ్జెట్ పత్రాలను అలాగే సిద్ధం చేసి శనివారం అసెంబ్లీకి సమర్పించనున్నారు. అయితే స్టాలిన్ తీసుకున్న ఈ నిర్ణయం తీవ్ర విమర్శలకు కారణం అవుతోంది. ఆ సింబల్ డిజైన్ చేసింది ఓ తమిళ యువకుడు. 2010 ఆ యువకుడు డిజైన్ చేసిన రూపాయి సింబల్ కు కేంద్రం ఆమోద ముద్ర వేసింది. డాలర్ తరహాలో రూపాయికీ ఓ సింబల్ ఉండాలని కేంద్రం పోటీలు పెట్టి ఈ సింబల్ ను ఎంపిక చేసింది. ఆ యువకుడు ఎవరో కాదు.. డీఎంకేకు చెందిన మాజీ ఎమ్మెల్యే. అప్పట్లో ఆ యువకుడ్ని కరుణానిధి అభినందించారు కూడా. ఇప్పుడు రూపాయి సింబల్ హిందీలో ఉందని దాన్ని తీసేస్తామంటున్నారు స్టాలిన్. స్టాలిన్ తమిళుల్ని అవమానిస్తున్నారని విమర్శలు ప్రారంభమయ్యాయి. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు స్టుపిడ్ నిర్ణయం అన్నారు. హిందీ సంగతేమో కానీ ఈ నిర్ణయం స్టాలిన్ కు రివర్స్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం జరగదు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** హైదరాబాద్ : నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయంగానీ, నష్టంగానీ జరుగదని రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ బోర్డు సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ చెప్పారు. డీలిమిటేషన్‌ను పక్కనబెట్టి ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీల అమలుపై అఖిల పక్షాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. పార్లమెంట్ డీలిమిటేషన్ బిల్లు తర్వాతనే మహిళా రిజర్వేషన్ బిల్లును పెడతామని స్పష్టం చేశారు. తమిళనాడులో వచ్చే ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టేందుకు డీఎంకే యత్నిస్తున్నదని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డీలిమిటేషన్ పేరుతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలను డీఎంకే సంప్రదించిందన్నారు. డీఎంకే అఖిలపక్షానికి వెళ్తామని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రకటించాయని గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న అఖిల పక్ష సమావేశాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తమిళనాడులో స్టాలిన్ సర్కారు అవినీతిలో, మద్యం కుంభకోణంలో కూరుకుపోయిందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీ ఎదుగుదలను డీఎంకే, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు జీర్ణించుకోలేకపోతున్నాయన్నారు. రేవంత్ పాలనలో తెలంగాణ ప్రజలు విసిగిపోయారన్నారు.



# భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం వెంకటాపురంలో స్వామివారి తిరుకల్యాణం

అంగరంగ వైభవంగా తిరుకల్యాణ మహోత్సవం
వేలాదిమంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహణ
వెంకటాపురం ఆలయంలో భక్తిపారవశ్యంలో స్వామివారి తిరుకల్యాణం
భక్తజనం హర్షధ్వానాలతో మార్మోగిన వెంకటాపురం
తిరుకల్యాణ మహోత్సవం ఘనంగా
భక్తి పారవశ్యంలో వెంకటాపురం లి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం వైభవం
వేద ఘోష, నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగిన తిరుకల్యాణం
వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం
భక్తి సౌరభంతో కిటకిటలాడిన వెంకటాపురం
వైభవోపేతంగా శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుకల్యాణం
అంగరంగ వైభవంగా శ్రీ అలివేలు మంగా సమేత శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి తిరుకల్యాణ మహోత్సవం
వేలాదిమంది భక్తుల నడుమ భక్తిశ్రద్ధలతో మహోత్సవం ఘనంగా నిర్వహణ







**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ మార్చి 14**

ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రారంభమైన ఈ మహోత్సవం, వేద మంత్రోచ్ఛారణల మధ్య, భక్తుల నామస్మరణతో నడుస్తూ, విశేష భక్తిరసంతో ఆలయ ప్రాంగణాన్ని పులకరింపజేసింది.

భక్తుల రద్దీతో కళకళలాడిన వెంకటాపురం

చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. వేలాదిమంది భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు ఆలయానికి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం, ప్రధాన వీధులు కిటకిటలాడాయి. భద్రాచలం నుంచి వచ్చి వ్యాపారులు ఏర్పాటు చేసిన వందల సంఖ్యలో బొమ్మల దుకాణాలు, వివిధ వస్తువుల స్టాళ్లు భక్తులను ఆకర్షించాయి.

సౌకర్యాల ఏర్పాటు – భక్తులకు సేవలందించిన స్వచ్ఛంద సంస్థలు

భక్తుల సౌకర్యార్థం దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, (డిసి)ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. చలువ పందిళ్లు ఏర్పాటు చేసి, భక్తులకు నీటి సదుపాయం అందించారు. అలాగే సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మంచినీళ్ల పంపిణీ నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసి, వేలాదిమంది భక్తులకు మహాప్రసాద వితరణ చేశారు.

భక్తిశ్రద్ధలతో తిరుకల్యాణం – రహదారులన్నీ భక్తులతో నిండిపోయిన దృశ్యాలు

తిరుకల్యాణం సందర్భంగా వెంకటాపురం పట్టణం పూర్తిగా భక్తులతో నిండిపోయింది. వ్యవసాయ పనులు విరమించి భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవం తరలివచ్చారు. ప్రధాన వీధుల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ పరిసర రహదారుల్లో ట్రాఫిక్ తీవ్రంగా కనిపించింది.

విశేషంగా నిర్వహించిన మహోత్సవం

ఈ మహోత్సవంలో 40 వేల నుంచి 50 వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందారు. విశేష భక్తిశ్రద్ధల మధ్య ముగిసిన ఈ కల్యాణోత్సవం వెంకటాపురంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.

శ్రీవారిబికళ్యాణం వెంకటేశ్వరస్వామి వెంకటాపురం భక్తులరద్దీ తిరుకల్యాణమహోత్సవం

# దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వ మాయాజాలం..!

## సంపదను దోచుకుని బిచ్చం వేస్తున్న దౌర్భాగ్యం..!

## చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 14**

"వసూలు చేసేది కొండంత... ఇచ్చేది గంపంత..!"

దక్షిణాది రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆగ్రహానికి ఇదే ప్రధాన కారణం. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల సంపదను స్వాహా చేసుకుంటూ, అభివృద్ధి పేరుతో వాటికి కేవలం తుంటి నాణేలు వేయడం దక్షిణాది ప్రజలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. తక్కువ ఆదాయాన్ని ఇచ్చే ఉత్తర భారత రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయిస్తూ, దేశానికి ప్రధాన ఆదాయాన్ని సమకూర్చే దక్షిణాది రాష్ట్రాలను పూర్తిగా అనాథలుగా మార్చేస్తున్న తీరు ఇప్పుడు విమర్శలకు దారి తీస్తోంది.

దక్షిణాది పై చిన్నచూపు – కేంద్ర ప్రభుత్వ దొంగ రాజకీయం..!

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ (సీకే) మాట్లాడుతూ "కేంద్రం దక్షిణాది రాష్ట్రాలను సగం దారి త్రిప్పి దోచుకుంటోంది. సంపద మొత్తం తీసుకుని, అభివృద్ధికి గిట్టుబాటు కాని మొండి బడ్జెట్ కేటాయిస్తోంది" అంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఆయన "సొమ్ము ఒకడిది... సోకొకడిది!" అంటూ వేమన పద్యాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వ అన్యాయాన్ని ఎండగట్టారు.

"కొట్టిన చెయ్యే తెగదు, కొట్టిన మాటే తగులు
దేశంబు లోని రాజుల నీతి తెలుపవే!"

వేమన పద్యంలో చెప్పినట్టు, దక్షిణాది రాష్ట్రాలు సంపదను సమకూర్చే రాజులు, కానీ పాలన మాత్రం ఇతర రాష్ట్రాలకు వదిలేసినట్లు కేంద్రం వ్యవహరిస్తోంది.

సంపద దోచుకుంటూ అభివృద్ధికి అడ్డు వేస్తున్న కేంద్రం

దేశానికి 65% ఆదాయాన్ని దక్షిణాది రాష్ట్రాలే అందిస్తున్నాయి

అభివృద్ధి నిధుల పంపిణీలో దక్షిణాదిని అణగదొక్కే విధానం

బీజేపీ నాయకులు నోరుమెదపని తీరుతో మరింత అన్యాయం

ఉత్తర భారత రాష్ట్రాలకు అధిక నిధులు – దక్షిణాది రాష్ట్రాలకు అణచివేత

ప్రధాన మంత్రి, రాష్ట్రపతి పదవులు దక్షిణాదికి దూరం –అన్యాయపు వ్యవస్థ

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ ఏకం కావాల్సిన సమయం వచ్చిందా?


కేంద్రం దక్షిణాదిని గౌరవించాలంటే దక్షిణాది రాష్ట్రాలన్నీ కలిసికట్టుగా ఉద్యమించాలి అని చుంచు కుమార్ అన్నారు. ఆయన "తెలంగాణ పోరాటం ఎలా విజయవంతమైందో, దక్షిణాది రాష్ట్రాల హక్కుల కోసం అచ్చంగా అలాంటి ఉద్యమమే కావాలి" అని స్పష్టం చేశారు. తమిళనాడులో డీఎంకే పార్టీ లాగా అన్ని దక్షిణాది రాష్ట్రాల పార్టీలూ ఒకే తాటిపైకి వస్తేనే కేంద్రం మన వైపు చూసే పరిస్థితి వస్తుంది అని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.

కేంద్రాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చింది!

దక్షిణాది రాష్ట్రాలు సంపదను దోచుకుని, అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికైనా ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ అన్యాయాన్ని ఎదుర్కొని, దక్షిణాదిని ఒక్కటిగా చేసే సమయం వచ్చింది!

దక్షిణాదికీ అన్యాయం సంపద దోపిడి కేంద్రం కుట్ర దక్షిణాది ఏకం


# హీరో బాలకృష్ణ ఇంటి ఫెన్సింగ్‌ను ఢీకొట్టిన కారు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 14**

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంటి ముందు శుక్రవారం తెల్లవారుజామున ఓ కారు బీభత్సం సృష్టించింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్–1లో వేగంగా వచ్చిన ఓ కారు బాలయ్య ఇంటి ముందున్న ఫెన్సింగ్‌ను ఢీకొట్టింది. కారు మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్–45 మీదుగా చెక్ పోస్ట్ వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బాలకృష్ణ ఇంటి ముందున్న ఫెన్సింగ్‌తో పాటు కారు ముందు భాగం ధ్వంసమయ్యాయి. అయితే, డ్రైవర్ అతివేగంతో పాటు నిద్రమత్తే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదం గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీలో మెరిట్ కం రోస్టర్ పద్ధతిలోనే టీచర్ల సీనియారిటీ జాబితా



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14**

ఏపీలో ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించి అన్ని జిల్లాల్లో సీనియారిటీ లిస్టులు మెరిట్ కం రోస్టర్ పద్ధతిలోనే తయారు చేస్తారని విద్యా శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ జాబితాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే తెలియజేయాలని చెప్పారు. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలతో విద్యా శాఖ డైరెక్టర్ విజయరామరాజు సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సంఘాలు అడిగిన సందేహాలకు వివరణ ఇచ్చారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని రూపుమాపి,నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్!

**గాజువాక, నివాస్ న్యూస్,మార్చి 14**

వార్డులో నివసిస్తున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని సమూలంగా రూపుమాపి,నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలుపుకుంటున్నానని మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)79వ వార్డు కార్పొరేటర్,టీడీపీ రాష్ట్ర సీనియర్ నేత,క్లస్టర్ ఇంఛార్జ్ రౌతు శ్రీనివాస్ ఆనందంగా తెలియజేశారు,గాజువాక నియోజకవర్గంలోనున్న జీవీఎంసీ 79వ వార్డు పరిధిలో ఉన్న అగనంపూడి మేజర్ పంచాయతీ గ్రామంలో''ఉక్కు వాడ''గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు,తెలుగుదేశం(టీడీపీ)రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సంపూర్ణ సహకారంతో గల్లవాని పాలెం రామాలయం వద్ద, వేపచెట్టు జంక్షన్ వద్ద,కొయ్య సత్యనారాయణ రెడ్డి(కేఎస్ఎన్ రెడ్డి)నగర్ ఉప్పర కాలనీ వద్ద, ప్రశాంతి నగర్,శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన రింగు లైట్లను వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ తన అమృత హస్తాల మీదుగా ఆహ్లాదకరమైన వాతావరణంలో అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు,ఈ మహత్తరమైన అభివృద్ధి వేడుకలో తురసాల శ్రీనివాస రావు,గల్లా రుద్ర కుమార్,గల్లా సూర్యనారాయణ,గల్లా నరసింగరావు, ఈశ్వరరావు,గల్లా చెన్నారావు,గల్లా శ్రీనివాస రావు(శ్రీను), మామిడి నాగు,సింగిడి సింహాచలం,రమణ,గ్రామ పెద్దలు, మహిళలు, గృహిణులు,యువతీ యువకులు,టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆళ్ళపల్లిని అగ్రస్థానంలో నిలపాలి..

ఆళ్ళపల్లి : **నివాస్ న్యూస్ ప్రతినిధి** జలసంచయ్ జన్ భగీదారి క్యాచ్ ది రైన్ అమలులో జిల్లాలోనే ఆళ్ళపల్లి మండలాన్ని అగ్రస్థానంలో నిలపాలని స్థానిక ఎంపీడీవో డి.శ్రీనివాస్ అన్నారు. ఆళ్ళపల్లి మండల కేంద్రంలో జల సంచయ్ కార్యక్రమం అమలులో భాగంగా గురువారం ఎంపీడీవో స్వయంగా ఇంకుడు గుంతను స్థానిక కార్యదర్శి వి.శిరీష, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం రఘునాథ్, సిబ్బందితో కలిసి తవ్వారు. దీనికి గాను స్థానిక యువకులతో మమేకపై నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ఆళ్ళపల్లి మండలం అగ్రస్థానంలో ఉండాలని పేర్కొన్నారు. ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి పెరుగుతుందని అన్నారు. భవిష్యత్లో నీటి ఎద్దడి లేకుండా ప్రతి నీటి బొట్టు వృథా కాకుండా చూడాలని చెప్పారు.



# ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి

అశ్వారావుపేట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకపోగా,అధికారం చేపట్టాక ప్రకటించిన పథకాలను సైతం లబ్ధిదారులకు అందజేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది అని, ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజాప్రతినిధుల అలసత్వాన్ని ప్రజల్లో తీసుకెళ్ళి వారిని చైతన్యం చేయాలని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజక వర్గం ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన అశ్వారావుపేట మండలం పర్యటించారు. మామిళ్ళవారిగూడెం లో కనకం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.అనంతరం వనపర్తి మోహన్ రావు నివాసంలో స్థానిక ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని, అధికారంలోకి రావాలనే ఆశతో అడ్డగోలుగా హామీలిచ్చి నేడు అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేసి కాలక్షేపం చేస్తున్నారని ఆక్షేపించారు.ఏ క్షణం ఎవరి సీటు పోతుందో అనే భయంతో ప్రజలను,పరిపాలనను గాలికి వదిలేసి ప్రతి ఒకరు దోచుకునే, దాచుకునే పనిలో ఉన్నారని.ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందున స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి సైతం వెనకడుగు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏ నిమిషమైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు తప్పదని,ఆ సమయంలో నాయకులు, కార్యకర్తలు అందరు సమన్వయంతో పని చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించాలని అన్నారు. నేడు కష్టంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో అదే స్థాయిల గౌరవం దక్కే విధంగా చూస్తానని అన్నారు.

రేమళ్ళ వెంకట్రావు కు నివాళులు

అశ్వారావుపేట మాజీ ఉప సర్పంచ్ రేమళ్ళ కేదార్నాథ్ తండ్రి రేమళ్ళ వెంకట్రావు వయోభారంతో కూడిన అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అద్యక్షులు జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జుజ్జూరి వెంకన్న బాబు, అశ్వారావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, మందపాటి రాజమోహన్ మోహన్ రెడ్డి,తాండ్ర యుగంధర్, కూరపాటి నరేష్, మిండ శ్రీనివాస్ రావు,కొర్సా ప్రతాప్,పొట్టా రాము,వనం బాబురావు, యాసం శ్రీను, తాటి వెంకప్ప, సింగిరాల నాగేంద్ర, రత్నకర్, కొనకళ్ళ శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు.

# హనుమకొండ జిల్లా గిరిజన భవన్ లో హోలీ సంబరాలు అంగరంగ వైభవంగా చేసుకోవడం జరిగింది,..





**హనుమకొండ జిల్లా మార్చి 14 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

బంజారా అసోసియేషన్ అధ్యక్షులు వి ఎన్ నాయక్ ఆధ్వర్యంలో ట్రై సిటీ వరంగల్ లో ఉన్న గిరిజన బంజారా నాయకులు అందరూ కలిసి ఒకే వేదికపై హోలీ సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గిరిజన జాతి పెద్దలు కులాలు సంఘ నాయకులు విద్యార్థి సంఘం నాయకులు ఉద్యోగస్తులు మేధావులు అందరూ మహిళలు అందరూ వచ్చి గిరిజన భవన్ లో ఆటపాటలతో కలర్ఫుల్ హోలీగా బంజారా జాతి ఒకే చోట నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం రంగుల పండుగ హోలీ మిమ్మల్ని అపారమైన ఆనందంతో నింపి, మీ జీవితాన్ని ప్రేమ, సంతోషం, ఆరోగ్యం, సంపదలతో కళకళలాడించేలా చేయాలని మనసారా కోరుకుంటున్నాను. ఈ హోలీ మనకు ప్రేమ, ఐక్యత, స్నేహం, సద్భావన వంటి విలువలను గుర్తుచేస్తుంది. జీవితంలో సొంతం, ఆనందం నింపే రంగుల మాదిరిగా మన హృదయాలు సంతోషంతో నిండిపోవాలని కోరుకుందాం. అప్పుడెప్పుడో ప్రహ్లాదుడు భక్తికి ప్రతీకగా నిలిచి, హోలిక దహనంతో చెడుపై మంచి గెలిచిన చారిత్రక సందర్భాన్ని ఈ పండుగ మళ్లీ మళ్లీ గుర్తు చేస్తుంది. అలాగే మన జీవితాల్లోనూ చెడు ఆలోచనలను, అపార్థాలను తొలగించి, మానవత్వాన్ని, ప్రేమను పెంచుకుందాం. ఈ రంగుల పండుగలో మీ కుటుంబసభ్యులు, మిత్రులు అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని, మీకు మరింత విజయాలు లభించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాను. ట్రై సిటి లో ఉన్న గిరిజన బంజారా నాయకులు అందరూ ఒకే చోటుకి వచ్చి కలర్ఫుల్ హోలీ గా నిర్వహించుకున్న ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీ ఎన్ నాయక్ జాటోత్ కిషన్ నాయక్ సురేష్ లాల్ డి ఎస్ వెంకన్న వీరన్న నాయక్ వీరమ్మ గోపి సింగ్ సత్తమ్మ బిక్షపతి బానోత్ వెంకట్ నాయక్ లావుడియా రాజు నాయక్ జర్నలిస్ట్ శ్రవణ్ కుమార్ గాంగు నాయక్ మురళి నాయక్ జవహర్లాల్ డాక్టర్ చందు లాకావత్ రవీందర్ నాయక్ లోక నాయక్ వినోద్ జి రాజు నాయక్ బిజెపి రాజు నాయక్ మదన్ హేమానాయక్ మోదిన్ వెంకట్ డి కిషోర్ మోహన్ సమ్ములాల్ మాంజా సునీల్ శ్రీను జగ్రామ్ రామ్ చందర్ నాయక్ రామ్ లాల్ అనసూయ హనుమంతు రమేష్ జోహార్ లాల్ హరి సింగ్ రవినాథ్ వెంకన్న శ్యామ్ సోమ్లా పూజారి జై సింగ్ రామన్న నాయక్ జవహర్లాల్ సోము నాయక్ జగత్ సింగ్ అమృనాయక్ ధర్మానాయక్ రాములు నాయక్ సిద్దు హుస్సేన్ గంగు నాయక్ సుమన్ మొదలైన వారు పాల్గొని హోలీ పండుగ విజయవంతం చేయడం జరిగింది

# 74 వ వార్డు క్వారీ రోడ్డు శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి సారి ఊరేగింపు .. పాల్గొన్న కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి





**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 14**

మహావిశాఖ నగరపాలక సంస్థ 74వ వార్డు క్వారీ రోడ్డులో శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి ఈ నెల 29న కొత్త అమావాస్య పండుగ సందర్భంగా అమ్మవారి సారి ఊరేగింపు నిర్వహించారు. ముఖ్య అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి సారి ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరారు. వంశి రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ నూకాంబిక ఆలయం వెలసిన దగ్గర నుంచి గ్రామస్తులు ఆహ్వానించి పండగ జరుపుకోవడం పండగ రోజులలో ప్రతి రోజు కార్యక్రమం నిర్వహిస్తూ అన్నసంతర్పణ, సారీ ఊరేగింపు ప్రతి రోజు స్టేజి ప్రోగ్రాములు జరిపించడం ఆనందదాయకమని అమ్మవారు దీవెనలు గ్రామస్తులు,గాజువాక నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో తోలనాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునా మని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ,మహిళలు యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని శ్రీ స్వర్ణ నూకాంబిక అమ్మవారి సారీ ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ఎస్సీ వర్గీకరణ నివేదికపై అధ్యయనానికి మంత్రుల కమిటీ ఏర్పాటు

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

GAD – CABINET – Constitute a Group of Ministers to study the report submitted by Shri Rajiv Ranjan Mishra, I.A.S.(Retd.,) One-Man Commission on sub-classification of Scheduled Castes among the various sub-groups of Scheduled Castes in the State of Andhra Pradesh – Orders – Issued.

= = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = = =

GENERAL ADMINISTRATION (CABINET.I) DEPARTMENT

G O RT.NO. DATED:13-03-2025

ORDER:

The Government have decided to constitute a Group of Ministers to study the report submitted by Shri Rajiv Ranjan Mishra, I.A.S.(Retd.,) One-Man Commission on sub-classification of Scheduled Castes among the various sub-groups of Scheduled Castes in the State of Andhra Pradesh and to make suggestions, observations and recommendations.

2. Accordingly, Government hereby constitute a Group of Ministers with the following Ministers:

| | | |
|---|---|---|
| 1 | Sri Dola Bala Veeranjaneya Swamy, Hon'ble Minister for Social Welfare; Disabled and Senior Citizen Welfare; Sachivalayam & Village Volunteer | Member |
| 2 | Smt Vangalapudi Anitha, Hon'ble Minister for Home Affairs & Disaster Management | Member |
| 3 | Sri B.C. Janardhan Reddy Hon'ble Minister for R & B; I & I | Member |
| 4 | Sri Nadendla Manohar, Hon'ble Minister for Food & Civil Supplies; Consumer Affairs | Member |
| 5 | Sri Satya Kumar Yadav Hon'ble Minister for Health; FW & ME | Member |

3. The Secretary to Government, Social Welfare Department shall be the Convenor of the above Group of Ministers to convene the Meeting and coordinate the Group of Ministers Proceedings. The Group of Ministers may take the assistance of any other Officers as may be required.

4. The Group of Ministers shall submit their suggestions/observations/ recommendations to the Government, at the earliest.

P.T.O

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 14**

ఏపి ప్రభుత్వం ఎస్సీ కులాల వర్గీకరణ కోసం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఇటీవల ఎస్సీ వర్గీకరణ నివేదిక ప్రభుత్వానికి సమర్పించారు ఈ నివేదిక పరిశీలన చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని మంత్రుల కమిటీ ఏర్పాటు చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం.

ఈ కమిటీలో సభ్యులు:

1. డోల బలవీరాంజనేయ స్వామి
2. వంగాలపూడి అనిత
3. బిసి.జనార్ధన్ రెడ్డి
4. నాదెండ్ల మనోహర్
5. సత్యకుమార్ యాదవ్

# తెలంగాణలో రేషన్ కార్డులకు కొత్త రంగులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 14**

ఏ పి ఎల్ .కుటుంబాలకు గులాబీ రంగు బదులు గ్రీన్ కార్డులు బిపిఎల్ కుటుంబాలకు మూడు రంగుల కార్డులు ఇచ్చే యోచన రేషన్ కార్డులో మార్పులపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ పలు డిజైన్లను తయారు చేసిన పౌరసరఫరాలశాఖ

# ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ.. ఒకరి మృతి



అశ్వారావుపేట : మండలంలోని తిరుములకుంట సమీపంలో శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీ కొన్న ఘటనలో ఒకరు అక్కడిక్కడే మృతి చెందాడు. ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాద స్థలానికి చేరుకున్న ఎస్ఐ యయాతి రాజు సమాచారం సేకరించి విచారణ చేపట్టారు. ముల్కలపల్లి మండలం పొగళ్ళపల్లి కి చెందిన అమరవరపు మనోహర్ వినాయకపురం నుండి ములకలపల్లి వస్తున్న క్రమంలో ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా, జీలుగుమిల్లి మండలం, టి.గంగన్నగూడెం కు చెందిన కొర్సా సత్తిరాజు తోగ్గూడెం నుండి వినాయక పురం వెళ్తూ తిరుములకుంట సమీపంలోని సమ్మక్క సారలమ్మ గుడి ఎదురుగా ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నారు.

# ప్రియదర్శిని విద్యార్థుల సమక్షంలో సీటీఆర్ఐ బాసి పుట్టినరోజు వేడుకలు



రాజమహేంద్రవరం:**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రియదర్శని చెవిటి మూగ ఆశ్రమంలో అడ్డాల భాస్కర్ అలియాస్ సీటీఆర్ఐ బాసి పుట్టినరోజు వేడుకలు విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చెవిటి మూగ విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసి అనంతరం కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా బాసి మాట్లాడుతూ ప్రియదర్శిని విద్యార్థుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం మనసుకు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందని అన్నారు.రౌతు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బూడిద శరత్ కుమార్ కొత్తల కిషోర్, ప్రవీణ్, చక్రి, సురేందర్ రెడ్డి, పెద్దలంక సురేష్, కర్ని గౌతమ్, మణితేజ, సాయికుమార్, కోమలరాం తదితరులు పాల్గొన్నారు


# ఆకస్మిక తనిఖీలు చేపట్టిన మండల విద్యాశాఖ అధికారులు



రేపల్లె **నివాస్ న్యూస్ ప్రతినిధి** బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం కేంద్రంలో గురువారం మండల పరిధిలోని పాఠశాల రికార్డుల తనిఖీ నిర్వహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు అందరూ సంసిద్ధంగా ఉండాలని నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారులు ఆర్. శోభాచంద్, జి, శేషు గోపాలం అన్నారు. నిజాంపట్నం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నక్షత్రం నగర్, శారద నగర్ లోని ప్రాథమిక పాఠశాల లను వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాఠశాల రికార్డులన్నింటినీ మరియు మధ్యాహ్న భోజన పథక నిర్వాహణ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. వారు తనిఖీ చేసిన రెండు పాఠశాలల ఉపాధ్యాయుల పనితీరు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజన పథకం మెనూలో జరుగుతున్న మార్పులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా మాట్లాడటం తో విద్యాశాఖ అధికారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వార్షిక తనిఖీకి భాగంగా మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోపాలపురం రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం





రాజమహేంద్రవరం**నివాస్ న్యూస్ ప్రతినిధి** ,రోడ్డు ప్రమాదంలో నాన్నమ్మ, మనవడు ప్రాణాలు కోల్పోయిన ఘటన దేవరపల్లి మండలంలోని దుద్దుకూరు జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. గోపాలపురం గ్రామానికి చెందిన నానమ్మ మీరా తున్నీషా(65), మనవడు షేక్ నమీర్(20)లు పంగిడిలోని ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వెళ్లి ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా దుద్దుకూరు వచ్చేసరికి ముందుగా వెళ్తున్న లారీని వెనుక నుండి డీ కొట్టారు. దింతో తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో పడివున్న వారిని, అంబులెన్స్‌లో రాజమండ్రి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పైలేరియా నివారణ పై అవగాహన కార్యక్రమం క్యూలెక్స్ దోమతో జర భద్రం - ఆర్ ఫణీంద్రబాబు



ఏలూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం లోని టి.నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో గురువారం జాతీయ ఫైలేరియా బోధకాలు నివారణకు డా. పణీంద్రబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని నాలుగు సచివాలయాలలో ఫైలేరియా కేసులకు ప్రభుత్వం అందిస్తున్న వాటర్ టబ్,మగ్ ,సబ్బు టవల్ ఆయింట్ ,ఇవ్వడం జరిగిందని వారు తెలి పారు. ఈసందర్భంగా డాక్టర్ ఫణీ ంద్ర బాబు మాట్లాడుతూ బోధకా లు వ్యాది అనేది క్యూలెక్స్ దోమ కుట్టడం వలన వస్తోందని అన్నా రు. మన ఇంటి పరిసరాల్లో మురుగు నీటిలో నివాసం ఉంటుందన్నారు.రాత్రి వేలల్లో మనిషి నిద్రపోతున్న సమయంలో ఈదోమ కుట్టడం జరుగుతుందని తెలిపారు.తరుచూ జ్వరం రావడం, గజ్జల్లో బిల్ల కట్టడం మొదలగు లక్షణాలు కలిగి ఉంటారు ఈలక్షణాలు బయటపడితే వేంటనే ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ను సంప్రదించి తగు పరిక్షలు చేయించుకోవాలని అన్నారు ఈవ్యాధి కాలుకు లేక చెయ్యికు మొదలగు బాగాలకు వస్తోందని డాక్టర్ ఫణీంద్ర తెలిపారు.వ్యాది తీవ్రత పెరగకుండా ప్రభుత్వం వారు ఇచ్చే డిఈసి మాత్రలను వాడాలన్నారు ఈకార్యక్రమంలో చింతలపూడి సబ్యూనిట్ ఆఫీసర్ ప్రసాద్,హెల్త్ సూపర్ వైజర్లు, పి.మావులమ్మ, బేగ్, ఏఎన్ ఎమ్, ఆశాలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఆదరణ-3 పథకం సద్వినియోగం చేసుకోవాలి బిసి సమాజిక ప్రజలకు విజ్ఞప్తి చేసిన జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య







రేపల్లె. బాపట్ల జిల్లా నిజాంపట్నం స్థానిక మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కులాలకు ఆదరణ 3పథకం క్రింద గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధరణ 3 పథకం కింద,కమ్మరి, కుమ్మరి కంచుపనివారు, వడ్రంగి, రజక, నాయిబ్రాహ్మణ, చేనేత కార్మికులు, భవననిర్మాణపని వారు,దర్జీ, చేతిపనివారు సాధారణ పవర్ టాల్స్, స్వర్ణకారులు, పాల వ్యాపారం, మొదలగు బీసీ సంఘాల,వృత్తిసంఘాలనాయకులతోఈసమావేశానికి పైన తెలుపబడినవారుఅందరూ వచ్చి విషయాన్ని పరిపూర్ణంగాఅవగాహన చేసుకున్నారు.ఈ పథకం ఎవరికి వర్తించాలన్న ప్రతి ఒక్కరికి వారి వారి బ్యాంకుల సిబిల్ కోర్సు తప్పనిసరిగా ఉండాలని, ప్రతి ఒక్క వ్యక్తి కి లోన్ రావాలంటేసిబిల్ కోర్స్అనేది బ్యాంకువారు చెక్ చేస్తారని అలా లేనివారికి ఆదరణ లోన్ రాదని అందరూ వారి యొక్క సివిల్కోర్సును చెక్ చేసుకునీ వారిఅర్జీనీ నమోదు చేసుకోవాలనిఎంపీడీవో తెలియజేశారు.ఈకార్యక్రమానికి సీనియర్ సూపర్నెంట్ లక్ష్మి జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఎంపిటిసి సభ్యులునాజర్ఖాన్.బీసీవర్గాలకుచెందిన సభ్యులు హాజరయ్యారు.

# నిరాదరణ కోల్పోయిన పిల్లల్ని అక్కున చేర్చుకున్న దాతల్ని అభినందించిన డాక్టర్ విజయ భాస్కరరావు

కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 14 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం కావలి పట్టణం తుఫాన్ నగరంలోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నిత్యావసర వస్తువులు, బియ్యం మరియు ప్రతి నెలా వారి పేరు మీద పోస్టాఫీస్లో 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ విజయ భాస్కర రావు, విశ్రాంత లెక్చరర్ ఎం వి ఎన్ ప్రసాద రావులు పాల్గొన్నారు నిత్యావసర వస్తువులు వితరణ అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ విజయ భాస్కర రావుని సంయుక్త సేవా సంస్థ ద్వారా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నేటి ముఖ్య అతిథి డాక్టర్ సి హెచ్ విజయ భాస్కర రావు మాట్లాడుతూ ఆటోడ్రైవర్ సురేంద్ర గత 12 సంవత్సరాల క్రితం సంయుక్త సేవా సంస్థను స్థాపించి దాతల సహకారంతో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా నిరాదరణకు గురైన పిల్లల్ని సంయుక్త సేవా సంస్థ ద్వారా దత్తత తీసుకోని ప్రతినెలా వారి జీవనానికి అవసరమైన నిత్యావసర వస్తువులు, వారి పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ప్రతినెల 1000 రూపాయలు జమ చేస్తున్న దాతలు అందరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. పిల్లలందరూ బాగా చదువుకోవాలని చదివే అన్నిటికీ మూలం అని తెలిపారు. తమ యొక్క సహాయ సహారాలు సంయుక్త సేవా సంస్థకు




ఎప్పుడు ఉంటాయని తెలియజేశారు. సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పిల్లలకు సంరక్షణ అందిస్తున్న డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ – రాధ దంపతులకు డాక్టర్ బి సతీష్ – డాక్టర్ పి ఉషారాణి దంపతులకు డాక్టర్ పార్థసారథి రాజు – డాక్టర్ ఉషారాణి దంపతులకు డాక్టర్ జాహ్నవికి డాక్టర్ కె ఆనంద్ కుమార్ – డాక్టర్ టి మాధవీలత దంపతులకు డాక్టర్ పి శ్రీధర్ – డాక్టర్ కె ఝాన్సీ దంపతులకు పి పద్మజకు, యమ్ నితిన్ కుమార్ – నిఖిల దంపతులకు పచ్చిపులుసు వేదవ్యాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు

# గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి - శివసేన

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 14. పెదకూరపాడు నియోజకవర్గం పరిధిలోని క్రోసూరు పట్టణంలో గల మార్కెట్ యార్డులో జరుగుతున్న పశువుల సంత నుండి గోవులను అక్రమంగా పక్కరాష్ట్రాలైన కేరళ, తమిళనాడుకు రవాణా చేసి చట్ట విరుద్ధముగా గోవధశాలకు తరలింపు చర్యలను అడ్డుకోవాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రోసూరు లోని ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ అంతేకాకుండా స్థానిక నియోజకవర్గంలో రహస్యముగా గోమాంసాన్ని విక్రయిస్తున్నట్టు మా దృష్టికి తెలియవచ్చిందని తెలిపారు. దేశంలో గోవధ నిషేధ చట్టము అమలులో ఉన్న రాష్ట్రంలో ఎందుకు అమలుకావటం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గోవధకు ఎవరైనా పాల్పడితే వారికి కఠినంగా శిక్షలు పడేలా చూడాలని అధికారులుని కోరారు .1977 గోవధ నిషేధ చట్టము మరియు 1960 జంతు హింస నిరోధక చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులని కోరారు.ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు .



# ప్రయివేటు ఆస్పత్రి నిర్వాకం యువకుడి ప్రాణం మీదకొచ్చింది

జామి నివాస్ న్యూస్ ప్రతినిధి కొందరి ఆకతాయుల నిర్లక్ష్యం ఓ ప్రయివేటు అస్పత్రి నిర్వాకం పోలీసుల విధి నిర్వహణ లోపం వెరసి ఓ అమాయక యువకుడి ప్రాణాల మీదకు తెచ్చాయి. నిరుపేద కుటుంబానికి కంటి మీద కునుకు లేకుండా చేశాయి. వివరాల్లోకి వెళితే జామి మండల కేంద్రానికి చెందిన బత్తుల గౌతం (21) ఎల్లారమ్మ జాతర రోజున రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. జామి దుర్గామాత గుడి సమీపంలోబైకుపై వెళుతున్న గౌతంను ఎదురుగా వస్తున్న మరో బైకు బలంగా ఢకొరెది. దీంతో గాయపడిన గౌతంను కుటుంబ సభ్యులు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కాలు విరిగినట్లు నిర్ధారించిన ప్రభుత్వ వైద్యులు ఇక్కడ ఆపరేషన్ చేయాలంటే ఐదు, ఆరు రోజులు పడుతుంది మీ ఇష్టం అని సెలవిచ్చారు. గత్యంతరం లేక నగరంలోని ఓ ప్రయివేటు అస్పత్రికి అదే రోజు రాత్రి తరలించారు. ఆపరేషన్ చేస్తామని, అంతా ఆరోగ్య శ్రీ తోనే అయిపోతుందని చెప్పారు. 9 తేదీ మధ్యాహ్నం ఆపరేషన్ గదిలోకి వెళ్లిన గౌతంను అపస్మారక స్థితిలో బయటకు తీసుకురావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. గౌతం పరిస్థితిపై వైద్యులను ఆరా తీయగా, మత్తు ఎక్కువైందని, తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి విశాఖపట్నం తరలించారు. గౌతం ఆరోగ్య పరిస్థితి పూర్తిగా ప్రాణాల మీదకు వచ్చిందని అక్కడ వైద్యులు చెప్పడం కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

పోలీసుల నిర్లక్ష్యం

ఈనెల 7న రోడ్డు ప్రమాదం జరిగితే, ఇప్పటి వరకు ప్రమాదానికి కారణమైన బైక్ను పోలీసులు పట్టుకోపోవడం, కేసు నమోదు చేయకపోవడం గమనార్హం.



విజయనగరం ప్రభుత్వ అస్పత్రికి వెళితే ఇక్కడ సమయం పడుతుందని గౌతంను పంపేయడంతో ప్రయివేటు అస్పత్రుల దోపిడీకి ఊతం ఇచ్చినట్లు అయ్యింది. పోనీ అక్కడైనా సరైన వైద్యం అందించారంటే, వారి నిర్లక్ష్యమే ప్రాణాల మీదకు తెచ్చిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఎస్ఐ వీరజనార్ధన్ను ప్రజాశక్తి వివరణ కోరగా, ప్రమాదం జరిగిన వెంటనే బాధితులు సరైన సమాచారం ఇవ్వలేదని, అందుకే కేసు నమోదు చేయడంలో జాప్యం నెలకొందని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు గౌతం పరిస్థితిపై విచారించి, ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# ఆదాల-కాకాణి భేటీ

నెల్లూరు నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 14 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరులో నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నెల్లూరు నగరంలోని జిల్లా వైసీపీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు కాకాణి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు పలు అంశాలపైన, జిల్లాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య,పాశం శ్రీనివాస్, హరిబాబు



యాదవ్, యేసు నాయుడు, మల్లు సుధాకర్ రెడ్డి, వై వి రెడ్డి, కొండేటి నరసింహారావు, స్వర్ణ జీవన్ ప్రసాద్, శ్రీధర్ బాబు, కల్లూరు లక్ష్మీరెడ్డి, నాగ శ్రీనివాసులు రెడ్డి, షేక్ అల్లా బక్షు, షేక్ జిలాని, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

# వైజాగ్ స్టీల్ప్లాంట్ ఉద్యోగుల ఆందోళన

విశాఖ నివాస్ న్యూస్ ప్రతినిధి వైజాగ్ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నేడు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు ఉద్యోగులు పిలుపునిచ్చారు. ప్లాంట్ ప్రైవేటీకరణ, కార్మికుల తొలగింపునకు నిరసనగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పలుచోట్ల కార్మికుల నిరసనకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే నేడు ప్లాంట్ ప్రైవేటీకరణ, కార్మికుల తొలగింపునకు నిరసనగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు చేపట్టనున్నారు. ఆందోళన అనంతరం జిల్లా కలెక్టర్లకు



అఖిలపక్ష కార్మిక సంఘాలు వినతిపత్రం అందించనున్నారు. అయితే, గాజువాకలో నిరసన చేసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. మరోవైపు.. నిరసనలకు ఇలాంటి ఆంక్షలు ఎన్నడూ లేవని కార్మిక సంఘాల నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో కుర్మన్నపాలెం దీక్ష శిబిరంలోనే నిరసన చేపట్టాలని పోరాట కమిటీ నిర్ణయించింది.

# కొండను తవ్వేశారు

జామి:నివాస్ న్యూస్ ప్రతినిధి ఒకప్పుడు ఈ ఫొటోలో కనిపిస్తున్న దృశ్యమంతా పెద్దకొండతో నిండిన ప్రాంతం. కానీ పదేళ్ల కాలంలో కొండను పూర్తిగా తవ్వేసి లోతైన లోయలాగా మార్చేసిన పరిస్థితి. ఏళ్ళు తర్వాత గ్రామానికి వచ్చిన వారికి ఇక్కడ కొండ ఏమైందన్న ప్రశ్న తలెత్తక మానదు. ఇంతకీ కొండను తినేసిన బాపతు లెవరు? అంటే చటుక్కున గుర్తొచ్చేది మైనింగ్ మాఫియా అనక తప్పదు. అయితే కొండలు తినేసిన తర్వాత కూడా అక్రమ మైనింగ్ ఆగడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ సామాన్యులు చేసే క్వారీ పనులపై మైన్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు.మండల కేంద్రమైన జామి గ్రామ పంచాయతీలో సుమారుగా పదికి పైగా మైనింగ్ లీజులతో క్వారీలు నిర్వహించే వారు. ఇందులో పేదలు, దళితులు నిర్వహించే సొసైటీల క్వారీలు కూడా ఉన్నాయి. అయితే గత ప్రభుత్వం లోనే ఇసి (ఎన్విరాల్ మెంట్ క్లియరెన్స్ ) లేక సగానికి పైగా మూత బడ్డాయి. మూత బడిన క్వారీలనే జాతీయ రహదారి నిర్మాణ సంస్థ మైన్స్ అధికారులను మేనేజ్ చేసుకుని బినామీల పేరిట మైనింగ్ చేస్తుంది. ప్రాజెక్ట్ పూర్తయిపోయినా, ఆసంస్థ మైనింగ్ తవ్వకాలు ఆపకపోవడం విశేషం. ఇక్కడ మరో విచిత్రం ఏమంటే జాతీయ రహదారిని అనుకుని ఉన్న క్వారీలు, క్రషర్లు కూడా అధికారుల సాయంతో యథేచ్ఛగా నడుస్తున్నాయి. కానీ దళిత సొసైటీ పేరిట గత దశబ్ద కాలంగా 100 కుటుంబాలకు పైగా క్వారీ పనులు చేసుకొని జీవించేవారు. జాతీయ రహదారి నెపంతో పేదలు బతికే వీటిపైన మైన్స్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. దీంతో ఏళ్లగా ఉపాధినిచ్చే క్వారీలను వదిలేసి దళిత కుటుంబాలు వలస పోతున్న పరిస్థితి నెలకొంది.



బ్లాస్టింగుల భాగోతం ఎక్స్ప్లోజివ్ మైనింగ్ బ్లాస్టింగులు అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నా, పట్టించుకునే వారు లేకపోవడం గమనార్హం. ఇటీవల ఆర్టిఐపై స్థానిక గిరిజనులు క్వారీ పేలుళ్ళు నియంత్రణ బాధ్యత ఎవరన్నదానిపై వివరాలు కోరినప్పటికీ జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు, మైన్స్ శాఖలు విచిత్రమైన సమాధానాలు పంపడం అధికార నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతోంది. కలెక్టర్, ఎస్పి కార్యాలయాల నుంచి సమాధానాలు రాకపోగా, మ్కైనింగ్ శాఖ అధికారులు రెవిన్యూ, పోలీసులను అడగాలని ఉచిత సలహాలు ఇచ్చారు.

# నిరుద్యోగ భృతి ఏదీ?

చింతపల్లి:నివాస్ న్యూస్ ప్రతినిధి ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి నాయకులు రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వం పని చేస్తుందని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్నా పట్టించుకోలేదని పాడేరు వైకాపా మాజీ ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి విమర్శించారు. చింతపల్లి, జీకే వీధి ఎంపీపీలు కోరాబు అనూష దేవి, బోయిన కుమారిలతో కలిసి ఎంపీపీ నివాస గృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైకాపా నాయకులు ప్రశ్నిస్తుంటే ఎదురుదాడి చేయడం



ఎంతవరకు సమంజసమని ఆమె మండిపడ్డారు. ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు సూపర్ సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని లేకపోతే ప్రభుత్వంపై మరో ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

# 50 శాతం దాటని పన్నులు వసూలు

విజయనగరం :నివాస్ న్యూస్ ప్రతినిధి విజయనగరం నగర పాలక సంస్థ అధికారులు, రెవెన్యూ విభాగం సిబ్బంది మార్చి నెలాఖరు నాటికి శత శాతం పన్నులు వసూలు చేస్తారా అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. మార్చి నెలాఖరు నాటికి శత శాతం పన్నులు వసూలు చేయాలని కమిషనర్ నల్లనయ్య ఆదేశించినా ఇప్పటివరకు 50శాతం కూడా దాటలేదు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో 15 రోజులు మాత్రమే ఉంది. ఈనేపథ్యంలో వందశాతం పన్నుల లక్ష్యం చేరుకునేందుకు సిబ్బంది నానా తంటాలు పడుతున్నారు.నగర పాలక సంస్థలో మొత్తంగా రూ. 52.30కోట్లు బకాయిలతో కలుపుకొని ఈ ఏడాది పన్నులు వసూలు చేయాల్సి ఉంది.మార్చి 11వ తేదీ నాటికి రూ. 25.57 కోట్లు మాత్రమే వసూలైంది. అంటే కేవలం 49శాతం మాత్రమే వసూలు అయ్యింది. 11 నెలలు పాటు 50శాతం మాత్రమే వసూలు చేసిన అధికారులు ఇంకా 15రోజుల్లో మిగతా 50శాతం ఎలా వసూలు చేస్తారో వారికి తెలియాలి. వాస్తవానికి ప్రతి ఏడాది నగర పాలక సంస్థకు రావాల్సిన పన్నులు డిమాండ్ 31.83కోట్లు కాగా, ఇందులో 21.49 కోట్లు వసూలైంది. పాత బకాయిలు రూ.21 కోట్లు ఉంటే అందులో కేవలం రూ.4 కోట్లు మాత్రమే వచ్చింది. ఇంకా పాత మొండి బకాయిలు సుమారుగా రూ.17 కోట్లు పైన రావాల్సి ఉంది. మరో వైపు ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన పన్ను బకాయిలు రూ. 33.55 కోట్లు రావల్సి అండగా కేవలం కోటి ఆరు లక్షలు మాత్రమే మొన్నటికి వసూలైంది. సిబ్బంది ఉన్నా పురోగతి లేదుగత ఐదేళ్ల కితం వరకు కేవలం రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు మాత్రమే పన్నులు వసూలు చేసేవారు. అప్పుడు ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 70 శాతం వరకు వసూలు అయ్యేది. ప్రస్తుతం గత ప్రభుత్వం నియమించిన సచివాలయం వ్యవస్థ వచ్చిన తర్వాత రెవెన్యూ కార్యదర్శులు 59మంది అన్ని వార్డుల్లో ఉన్నారు. కానీ పురోగతి మాత్రం పన్నులు



వసూళ్లలో కనిపించడం లేదు. వాస్తవానికి ప్రతి రెండు అర్థ సంవత్సరాల్లో పన్నులు వసూలుపై దృష్టి సారిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ పరిస్థితి మారితే తప్ప శత శాతం పన్నులు వసూలు సాధ్యం కాదు. పాలకవర్గం సహకారం శూన్యం మరో వైపు నగర పాలక సంస్థలో డబ్బులు ఉన్నాయంటే ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమాలు పేరు చెప్పి వాటిని వాడుకునేందుకు ముందుకు వచ్చే పాలకులు పన్నులు వసూలు చేయించడంలో సహకారం మాత్రం ఉండటం లేదు. అధిక శాతం వ్యాపారులు, గృహ సముదాయాలు వారు చెల్లించాల్సి ఉంటుంది. ప్రధానంగా గృహ సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాల నుంచి బకాయిలు పేరుకుపోతున్నాయి. వీటితో పాటు రాజకీయ నాయకుల సిఫార్సులు కూడా మొండి బకాయిలు పేరుకోపోవడానికి కారణంగా తెలుస్తోంది. వార్డుల్లో ఉన్న ప్రజాప్రతినిధులు దృష్టి సారిస్తే కనీసం 80 నుంచి 90 శాతం వసూలు అయ్యేందుకు వీలుంటుందనే చర్చ జరుగుతోంది.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి

టంగుటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి విద్యార్థులు అందరూ కూడా ఆర్థిక అక్షరాస్యతపై, సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, బ్యాంకింగ్ సేవలపై పూర్తి అవగాహన కలిగి ఆర్థికంగా బలోపేతం కావాలని రమేష్ తెలియజేశారు. టంగుటూరు మండలంలో, శ్రీనిధి ఫిషరీస్ కళాశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్కు ముఖ్య అతిథిగా ప్రకాశం లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ డి రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ విజయరత్నం మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి, విద్యార్థులు చిన్నతనం నుంచే బడ్జెట్పై, ఆర్థిక ప్రణాళికపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని



తెలియజేశారు. ఈ వర్క్షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు. రూడ్సెట్ డైరెక్టర్ శ్రీనివాస్రెడ్డి, రిసోర్స్ పర్సన్లు అశోక్, శ్రీను, ట్రైనర్ డానియల్, టంగుటూరు కెనరా బ్యాంక్ మేనేజర్ సారంగధర మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 50 రోజుల్లో టిడిఆర్ బాండ్ల జారీ

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి పట్టణ ప్రాంతాల్లో ఆస్తులకు సంబంధించి జారీచేసే ట్రాన్సఫరబుల్ డెవలప్మెంట్ రైట్స్(టిడిఆర్) బాండ్లను వీలైనంత త్వరగా జారీచేయాలని పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్కుమార్ ఆదేశాలు జారీ చేశారు. బాండ్లకు సంబంధించిన దరఖాస్తులను నేరుగా తీసుకోవద్దని, ఆన్లైన్ పద్ధతిలోనే ఇవ్వాలనీ పేర్కొన్నారు. బాండ్ల జారీకి సంబంధించి నూతన విధివిధానాలకు సంబంధించిన ప్రక్రియపై ఆదేశాలు జారీచేశారు. దరఖాస్తు వెరిఫికేషన్కు 15 రోజులు, అభ్యంతరాలు, ఇతరాలను 15 రోజుల్లో పూర్తి చేయాలని అందులో పేర్కొన్నారు. బాండ్ల జారీకి సంబంధించి నాలుగు రోజుల్లో పేపరు ప్రకటన ఇవ్వాలని, ఏడు రోజుల్లో అభ్యంతరాలు స్వీకరించాలని సూచించారు. ఏడురోజుల పరిశీలన అనంతరం మరో ఆరు రోజుల్లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం వారం రోజుల్లో టిడిఆర్ బాండు జారీచేయాలని మొత్తం 50 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

# సిఎం సారూ.. పట్టించుకోరూ..!

ఏలూరు నివాస్ న్యూస్ ప్రతినిధి కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది నెలలు గడుస్తోంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని రైతులు, ఇక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ఇప్పటికీ కదలిక లేకుండాపోయింది. శనివారం సిఎం తణుకు పర్యటన నేపథ్యంలో జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. జిల్లాలోని సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఆక్వా రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారు. రెండు జిల్లాల్లో దాదాపు 2.50 లక్షల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. ఆక్వా సాగులో లక్షన్నర ఎకరాల్లో రొయ్యల సాగు ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి పెద్దఎత్తున ఆదాయం తెస్తున్న సాగులో ఆక్వా ఒకటి. ప్రస్తుతం ఆక్వా రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆక్వా మేతలు, మందుల ధరలు పెరిగిపోవడంతో పెట్టుబడి ఖర్చు పెరిగింది. ఎకరా రొయ్యల సాగుకు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షల వరకూ ఖర్చవుతోంది. ధర స్థిరంగా లేకపోవడంతో ఆక్వా రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. వంద కౌంట్ ధర కిలో రూ.290 నుంచి అమాంతంగా రూ.230కు పడిపోయింది. దీంతో ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి. పదెకరాలు దాటితే విద్యుత్ సబ్సిడీ సైతం ప్రభుత్వం ఇవ్వడం లేదు. దీంతో తమ సమస్యలు పరిష్కరించాలని కొన్నిరోజులుగా ఆక్వా రైతులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. తమ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సిఎంను ఆక్వా రైతులు కోరుతున్నారు.పరిశ్రమల కాలుష్యంతో తీవ్ర సమస్యలు..డెల్టా ఆధునికీరణ పూర్తి చేసేదెప్పుడో తణుకు నుంచి భీమవరం వరకూ ఉన్న దాదాపు 21 పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు 2014–19 మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో తేల్చారు. పరిశ్రమల కాలుష్యం అరికట్టేందుకు అప్పట్లో కార్మికశాఖ మంత్రిగా ఉన్న పితాని సత్యనారాయణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు భీమవరంలో ప్రత్యేక సమావేశం సైతం నిర్వహించారు. యనమదుర్రు డ్రెయిన్‌ను ప్రక్షాళిస్తామని చెప్పారు. ఆక్వా, ఇతర పరిశ్రమల నుంచి వస్తున్న కాలుష్యం పంట కాలువల్లోకి చేరి తాగేందుకు గుక్కెడు నీళ్లు లేకుండాపోయాయి. కిడ్నీ, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలు సైతం జనాలను చుట్టుముడుతున్నాయి. టిడిపి కూటమి అధికారంలోకొచ్చి పది నెలలు గడుస్తున్నా కాలుష్యంపై దృష్టి సారించని పరిస్థితి నెలకొంది. పరిశ్రమల కాలుష్యంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు. గోదావరి డెల్టా పరిధిలో 5.29 లక్షల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు. గత ప్రభుత్వం డెల్టా ఆధునికీకరణను పూర్తిగా పక్కన పెట్టేసింది. దీంతో కాలువలు మెరకదేరిపోవడం, షట్టర్లు వంటివి పాడైపోవడం జరిగింది. దీంతో చిన్నపాటి వర్షాలకు సైతం రైతులు వేలాది ఎకరాల్లో పంటను కోల్పోతున్నారు. గడిచిన ఖరీఫ్‌లోనూ జిల్లాలో దాదాపు 30 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది సైతం ఇప్పటి వరకూ డెల్టా ఆధునికీకరణకు సంబంధించి టెండర్లు పిలవలేదు. ఇరిగేషన్ అధికారులు రెండు జిల్లాల్లో దాదాపు రూ.450 కోట్లకు సంబంధించిన పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఆమోదం తెలిపి పనులు సాగించాలని రైతులు కోరుతున్నారు. కోకో పంటకు సరైన ధరలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కౌలురైతులకు ప్రత్యేక చట్టం తెస్తామని చెప్పినా ఇప్పటికీ జరగలేదు. రెండు జిల్లాల్లో మూడు లక్షల మంది కౌలురైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.కొల్లేరు సమస్యకు పరిష్కారం ఎప్పుడు? కొల్లేరు ప్రాంతంలో దాదాపు 120కుపైగా గ్రామాలు ఉండగా ఐదు లక్షలకుపైగా జనాభా ఉన్నారు. కొల్లేరును మూడో కాంటూరుకు కుదించాలని గత టిడిపి పాలనలో అసెంబ్లీలో తీర్మానం చేశారు. ఒక్క అడుగూ ముందుకు పడలేదు. సుప్రీంకోర్టు తీర్పు పేరుతో ప్రస్తుతం కొల్లేరులోని చేపల చెరువులకు అటవీ శాఖాధికారులు గండ్లు కొడుతున్నారు. దీంతో



రైతులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి. అంతేకాకుండా 2006లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో రైతులకు చెందిన 14 వేల ఎకరాల జిరాయితీ భూముల్లో చెరువులను సైతం గండ్లు కొట్టేసిన పరిస్థితి ఉంది. జిరాయతీ, ప్రభుత్వం ఇచ్చిన సొసైటీ భూములను తమకు అప్పగించాలని రైతులు కోరుతున్నారు. కొల్లేరు సరిహద్దులను తేల్చడంతోపాటు, మూడో కాంటూరుకు కుదించాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం కొల్లేరు సమస్యను ఎప్పటికి పరిష్కరిస్తుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కొల్లేరులోకి సముద్రపు నీరు ఎగదన్ని తీవ్ర నష్టం జరుగుతోంది. దుంపగడప, మొల్లపర్రు, తడిపాక వద్ద మూడు రెగ్యులేటర్ల నిర్మాణానికి గత ప్రభుత్వం గ్రీన్ సిగల్ ఇచ్చింది. రూ.450 కోట్లు కేటాయించింది. పనులు మాత్రం ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వం కొల్లేరు రెగ్యులేటర్ల నిర్మాణం పూర్తి చేయాలని జిల్లావాసులు కోరుతున్నారు.పోలవరం నిర్వాసితుల పరిస్థితి ఏమిటి? పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వం కోల్పోతున్న నిర్వాసితుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికీ పూర్తిస్థాయిలో పునరావాస ప్యాకేజీ అందని పరిస్థితి. గత ప్రభుత్వం పునరావాస ప్యాకేజీ రూ.పది లక్షలు ఇస్తామని చెప్పింది. కూటమి ప్రభుత్వం మాత్రం ఇటీవల రూ.6.25 లక్షల చొప్పున మాత్రమే ప్యాకేజీ సొమ్ము జమ చేసింది. 2006లో సేకరించిన భూములకు రూ.ఐదు లక్షల చొప్పున పరిహారం ఇస్తామని చెప్పినా ఇవ్వని పరిస్థితి. 18 ఏళ్లు నిండిన యువతకు పరిహారం విషయంలో కోతలు పెట్టింది. భూమికి భూమి ఇంకా పూర్తిస్థాయిలో ఇవ్వలేదు. కాలనీల నిర్మాణం పూర్తి చేయలేదు. జులై, ఆగస్టులో విరుచుకుపడుతున్న గోదావరి వరదలకు ప్రతియేటా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 21 వేల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వర్షాకాలం వచ్చేసరికి నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేసి ఖాళీ చేయించాల్సి ఉంది. ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు కాంటూరుతో సంబంధం లేకుండా పూర్తిస్థాయిలో పరిహారం అందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం నిర్వాసితులకు న్యాయం చేస్తుందా, లేదా అనే ప్రశ్న అందరినీ వెంటాడుతోంది.నేడు సిఎం పర్యటన సాగేదిలా.తణుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తణుకు పర్యటనకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. ఆయన శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు పట్టణానికి విచ్చేయనున్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అనే స్లోగన్‌తో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. హెలీకాప్టర్‌లో చంద్రబాబు శనివారం ఉదయం ఎనిమిది గంటలకు తణుకు ఎస్ఎంవిఎం పాలిటెక్నిక్ కళాశాలకు చేరుకుంటారు. అక్కడ స్వాగతం అనంతరం 8.21 నుండి 8.30 వరకు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలతో సమావేశమవుతారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల నుండి రోడ్డు మార్గంలో 8.35కి పట్టణంలోనిఎన్‌టిఆర్ పార్కుకు చేరుకుని 9.10 వరకు పారిశుధ్య కార్మికులతో మాట్లాడతారు. 9.15కి జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలకు చేరుకుని 10.15 వరకు ప్రజావేదిక నిర్వహిస్తారు. 10.15కి జూబ్లీ రోడ్డులోని నూలి వారి లేఅవుట్‌కు చేరుకుని 11.20 వరకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో, 11.20 నుండి 11.50 వరకు జిల్లా అధికారులతో సమావేశమవుతారు. 12 గంటలకు పాలిటెక్నిక్ కళాశాలలోని హెలీప్యాడ్‌కు చేరుకుంటారు.

# ఏప్రిల్ 3 నుంచి శ్రీపట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలు

వాల్మీకిపురం నివాస్ న్యూస్ ప్రతినిధి వాల్మీకిపురం పట్టణ నడిబొడ్డున వెలసి వెయ్యేళ్ల చరిత్ర కలిగిన శ్రీ పట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం తిరుమలలో టిటిడి అధికారులు పోస్టర్లను ఆవిష్కరించారు. ఏప్రిల్ 2న అంకురార్పణతో ప్రారంభమై 11న ముగుస్తాయి. 3వ తేదీ గురువారం ఉదయం ధ్వజారోహణం, రాత్రి గజవాహనం, 4వ తేదీ శుక్రవారం ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి హనుమంత వాహనం, 5వ తేదీ శనివారం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహనం, 6వ తేదీ ఆదివారం ఉదయం సర్వభూపాల వాహనం, రాత్రి పెద్దశేష వాహనం, 7వ తేదీ సోమవారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనం, మోహినీ అవతారం, 8వ తేదీ మంగళవారం ఉదయం తిరుచ్చి ఉ



త్సవం, రాత్రి 8 గంటల నుంచి కల్యాణోత్సవం, 11 గంటల నుంచి గరుడ వాహనం, 9వ తేదీ బుధవారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 10వ తేదీ గురువారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి అశ్వవాహనం (పార్వేట ఉత్సవం), 11వ తేదీ శుక్రవారం ఉదయం వసంతోత్సవం, మధ్యాహ్నం చక్రస్నానం, రాత్రి హంస వాహనం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. 12వ తేదీ రాత్రి పుష్పయాగం ఘనంగా నిర్వహిస్తారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలుగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కుటుంబీకులు వ్యవహరించేవారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న శ్రీ పట్టాభిరామాలయాన్ని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చొరవతో 1997 ఫిబ్రవరి 23న తిరుమల తిరుపతి దేవస్థానమునకు అనుబంధ దేవాలయంగా చేర్చారు. ఆనాటి నుంచి నేటి వరకు టిటిడి ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీ పట్టాభిరామ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# మహిళల భద్రతకు శక్తి యాప్ రక్షణ కవచం : ఎస్‌పి

రాయచోటి. నివాస్ న్యూస్ ప్రతినిధి :ప్రతి ఒక్క మహిళ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం పొందగలరని ఎస్‌పి వి.విద్యాసాగర్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన శక్తి యాప్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలు, బాలికల భద్రత కొరకు శక్తి యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఈయాప్ ప్రధానంగా మహిళలపై జరిగే వేధింపులు, అత్యాచారాలు, ఇతర హింసాత్మక సంఘటనలను నివారించటానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క మహిళ, గృహిణులు విద్యార్థులు, బాలికలు వారి యొక్క మొబైల్‌లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం, సహకారం పొందాలని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా ఎస్‌ఒఎస్ బటన్ ప్రెస్ చేస్తే వారు ఉన్న ప్రాంతం వివరాలు దగ్గర్లో ఉన్న పోలీసుస్టేషన్‌కు,



డయల్ 112 నెంబర్‌కు చేరుతుందని వెంటనే పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలానికి చేరుకొని వారికి రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపట్టడతామని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ఉద్యోగినులు, గృహిణులు అత్యవసర పరిస్థితుల్లో రక్షణ అవసరమైన వారు శక్తి యాప్ ద్వారా మరింత భద్రంగా ఉండగలరని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో పోలీస్ వారి యొక్క సహాయాన్ని పొందగలరని తెలిపారు.న మహిళలు, చిన్నారులు తమకు ఎదురయ్యే వివిధ ఫిర్యాదులు, ఇబ్బందులపై పోలీసు వారి సహాయం కొరకు శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్క మహిళ, విద్యార్థినులు, బాలికలు, ఉద్యోగినులు, గృహిణులు తమ మొబైల్ లో శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు.

# అందాల రాశి ఇన్ని ఆఫర్లు వద్దనుకుందా..?



ఢిల్లీ భామ రాశి ఖన్నా కెరీర్ మొదలు పెట్టింది హిందీ సినిమాలతోనే అయినా ఆమెని ఆదరించింది మాత్రం సౌత్ ఆడియన్స్ అని చెప్పొచ్చు. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ ఆమెను హీరోయిన్ గా గుర్తింపు ఇచ్చారు. మనం సినిమాలో ఏదో ఒక చిన్న పాత్ర చేసిన ఆమెను అవసరాల శ్రీనివాస్ ఊహలు గుసగుసలాడే సినిమాలో హీరోయిన్ గా చేశాడు. అంతకుముందే మద్రాస్ కేఫ్ సినిమాలో నటించింది రాశి ఖన్నా. కెరీర్ లో ఏ సినిమా సక్సెస్ అవుతుందో ఏ సినిమా ఫెయిల్ అవుతుందో చెప్పడం కష్టం.అయితే ముందు జడ్జ్ చేసి కొన్ని సినిమాల్లో తన పాత్ర నచ్చక చేయనని చెప్పేసిందట రాశి ఖన్నా. విచిత్రం ఏంటంటే అందులో చాలా సినిమాలు హిట్ అయినవి ఉండటమే.. రాశి ఖన్నా వదిలేసిన సినిమాలు కొన్ని హిట్ గా నిలిచాయి. అందులో మారుతి డైరెక్షన్ లో వచ్చిన మహానుభావుడు. శర్వానంద్ హీరోగా చేసిన ఈ సినిమాలో రాశి ఖన్నా పాత్ర నచ్చక సినిమా చేయనందట ఆ ఛాన్స్ మెహ్రీన్ కి వెళ్లింది. ఆమె ఖాతాలో ఒక మంచి హిట్ నిలిచింది. ఇదే కాదు %ఫ్%2 సినిమాలో హనీ పాత్రకి కూడా ముందు రాశి ఖన్నానే అనుకున్నాడట డైరెక్టర్ అనీల్ రావిపుడి. కానీ రాశికి ఆ క్యారెక్టర్ కూడా నచ్చలేదట. అలా అమ్మడు ఆ ఛాన్స్ కూడా వదులుకుంది. రాశి ఖన్నా మిస్ చేసుకున్న సూపర్ హిట్ సినిమాల్లో ఒకటి గీతా గోవిందం. విజయ్ దేవరకొండ రష్మిక జంటగా నటించిన ఆ సినిమా 100 కోట్లని కలెక్ట్ చేసింది. ఆ సినిమాలో రష్మికకు ముందు రాశికి ఆఫర్ వచ్చిందట. కానీ ఆమె వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల గీతా గోవిందం మిస్ చేసుకుందట. అలా రష్మికకు ఓ సూపర్ హిట్ దొరికేసింది. బెల్లంకొండ శ్రీనివాస్ రాక్షసుడు సినిమాలో కూడా అనుపమకు ముందు ఆఫర్ రాశికే రాగా ఆమె ఏవో కారణాల వల్ల కాదన్నదని తెలుస్తుంది. మజిలీ సినిమాలో దివ్యాన్ష కౌశిక్ నటించిన పాత్రకు రాశి ఖన్నాని అడిగారట. కానీ ఆ పాత్ర రాశి ఖన్నా చేయనని చెప్పిందట. తమిళంలో శింబు హీరోగా చేసిన మానాడులో హీరోయిన్ గా కూడా ఆమె ఛాన్స్ మిస్ చేసుకుంది.

# అందరూ నా పనైపోయిందనుకున్నారు: సేతుపతి


విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్న విజయ్ సేతుపతి మహారాజా సినిమాకు ముందు హీరోగా చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొడుతూనే వచ్చాయి. విడుదల1, విడుదల2కు పేరైతే వచ్చింది కానీ కమర్షియల్ గా మాత్రం ఆ రెండు సినిమాలు పెద్దగా సక్సెస్ అవలేదు. కానీ సేతుపతి విలన్ గా చేసిన సినిమాలు మాత్రం మంచి ఆదరణ పొందాయి. విజయ్ సేతుపతి హీరోగా నటించిన సినిమాలు మాత్రం ఫ్లాపులుగా నిలవడంతో అందరూ హీరోగా ఇక సేతుపతి పనైపోయిందనుకున్నారు. అలాంటి టైమ్ లో సేతుపతి కెరీర్ లో 50వ సినిమాగా వచ్చిన మహారాజా సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. సేతుపతి కెరీర్ లోనే మహారాజా మైల్ స్టోన్ మూవీ అయిపోయింది. కెరీర్ ముగిసిందనే టైమ్ కు మహారాజా సినిమా తనను మళ్లీ నిలబెట్టిందని రీసెంట్ గా సేతుపతి ఓ వేడుకలో తెలిపారు. స్టార్ బోల్డ్ ట్రీట్ ఓ అవార్డు ఫంక్షన్ లో మహా



రాజా మూవీకి బెస్ట్ యాక్టర్ అవార్డు రాగా, అవార్డు తీసుకున్న తర్వాత సేతుపతి ఈ మూవీ గురించి మాట్లాడి తన సంతోషాన్ని పంచుకున్నారు. 2–3 ఏళ్లుగా తన నుంచి వచ్చిన సినిమాలేవీ బాగా ఆడలేదని, సరైన టైమ్ లో వచ్చిన మహారాజా తనను నిజంగానే మహారాజాను చేసిందని, ఈ మూవీకి ఇన్ని ప్రశంసలొస్తాయని ఊహించలేదని, చైనాలో ఎక్కువ కలెక్షన్స్ సాధించిన చిత్రంగా మహారాజా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమాలో ఎలాంటి సాంగ్స్, అనవసరమైన ఫైట్స్ లేకుండా కేవలం కథతోనే మహారాజా సినిమాను నడిపించాడు డైరెక్టర్ నిథిలన్. కథతో పాటూ సేతుపతి తన నటన, స్క్రీన్ ప్రెజెన్స్ తో సినిమాను నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లాడు. తమిళంలోనే కాకుండా తెలుగులో కూడా మహారాజా సినిమాకు మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇదిలా ఉంటే విజయ్ సేతుపతి మహారాజా తర్వాత కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు. వచ్చిన కథలన్నీ ఒప్పుకోకుండా, బాగా నచ్చిన కథల్ని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. కథ బాగుండి తన పాత్రకు ప్రాధాన్యత ఉన్న సినిమాల్నే ఎంచుకుని వాటిని మాత్రమే చేయాలని సేతుపతి నిర్ణయించుకున్నారట. ఇక మీదట రెగ్యులర్ గా ఉండే విలన్ పాత్రలకు కూడా సేతుపతి నో చెప్తాడని అంటున్నారు.

# శ్రీలీల మళ్లీ పుంజుకుంటుందిగా..!

కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన శ్రీలీల మాస్ మహరాజ్ రవితేజ ధమాకాతో సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమా తర్వాత అమ్మడు వరుస సినిమా ఛాన్స్ లు అందుకుంది. ఐతే చేయడానికి అరడజను సినిమాల దాకా చేసినా అందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం తప్ప మిగతా సినిమాలన్నీ కూడా డిజప్పాయింట్ చేశాయి. కెరీర్ లో ఎంత తక్కువ టైం లో స్టార్ క్రేజ్ వచ్చిందో అంతే త్వరగా డౌన్ ఫాల్ అయ్యింది శ్రీలీల. కొద్దిపాటి గ్యాప్ తో మళ్లీ శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటుంది. స్టార్ బోల్డ్ ట్రీట్ ప్రస్తుతం రవితేజతో మాస్ జాతర సినిమా



చేస్తున్న శ్రీలీల నితిన్ రాబిన్ హుడ్ తో ఈ మంత్ ఎండ్ రాబోతుంది. ఈ సినిమాలతో పాటుగా అమ్మడు లేటెస్ట్ గా మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. ఇప్పటికే తెలుగుతో పాటు హిందీలో కార్తీక్ ఆర్యన్ తో ఒక సినిమా చేస్తుంది అమ్మడు. కోలీవుడ్ లో కూడా శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో అవకాశం దక్కించుకుంది. వీటితో పాటు మళ్లీ తెలుగు స్టార్ ఛాన్స్ లు వరుస కడుతున్నాయి. ఈ సినిమాలతో మళ్లీ శ్రీలీల పుంజుకుంటుందని చెప్పొచ్చు. శ్రీలీల డ్యాన్స్ సినిమాలకు అడ్వాంటేజ్ అవుతుంది. ఆమె ఉంటే మ్యూజిక్ అదిరిపోతుంది.

నివాస్ న్యూస్ సినిమా

# ఇస్మార్ట్ బ్యూటీ.. ఇచ్చి పడేస్తుంది..!



గ్లామర్ ఫీల్డ్ లో గెలవాలంటే వారికి తోచినట్టు కాదు ప్రేక్షకులకు నచ్చినట్టు ఉండాల్సి ఉంటుంది. ఎప్పుడూ కేవలం నటనతోనే ఆదరిస్తానంటే ఒప్పుకోరు హీరోయిన్ అన్నాక గ్లామర్ యాంగిల్ కూడా చూపించాల్సిందే. ఇప్పుడొస్తున్న భామల్లో అలా ఫిక్స్ అయి వచ్చే వారే ఎక్కువమంది ఉన్నారు. వారిలో ఇస్మార్ట్ బ్యూటీ నభా నటేష్ ఒకరు. సుధీర్ బాబు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన నభా మొదటి సినిమాతోనే తనలో నటిని పరిచయం చేసి మెప్పించింది. ఇక పూరీ చేతిలో పడ్డాక అమ్మడి ఫేట్ మారిపోయింది. ఇస్మార్ట్ శంకర్ సినిమాలో ఊర మాస్ పాత్రలో నభా నటేష్ అదరగొట్టేసింది. ఆ సినిమాతో నభాకి రావాల్సిన క్రేజ్ వచ్చేసింది. అయితే అలా వచ్చిన ఆ పాపులారిటీని అమ్మడు సరిగా వాడుకోలేకపోయింది. యువ హీరోలతో సినిమాలైతే చేస్తుంది కానీ కథల సెలక్షన్స్ కుదరక అమ్మడు కెరీర్ లో డీలా పడ్డది. నితిన్ మాస్ట్రో తర్వాత చేతిలో సినిమాలేవి లేకపోయినా సోషల్ మీడియాలో రకరకాల ఫోటో షూట్స్ తో మెప్పిస్తుంది నభా నటేష్. క్రిస్ మస్ సందర్భంగా నభా నటేష్ మరోసారి తన లేటెస్ట్ ఫోటో షూట్ తో రెచ్చిపోయింది. తొడల అందాలు కనిపించేలా అమ్మడు చేస్తున్న ఈ గ్లామర్ షో సోషల్ మీడియాలో అమ్మడి మైలేజ్ కి మంచి హైప్ ఇస్తున్నాయని చెప్పొచ్చు.